

హంద్రీనీవా కాలువను పరిశీలిస్తూ అధికారులతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

జెడ్పీ గరం గరం..!

జిల్లా పరిషత్‌లో అధికార టిడిపి, ప్రతిపక్ష వైసిపి సభ్యుల మధ్య వాడీవేడిగా వాదనలు నడిచాయి. విమర్శలు, ప్రతివిమర్శలతో గందరగోళం నెలకొంది. వీటి నడుమ ప్రజా సమస్యలపై నిర్దిష్టమైన చర్చలేవి లేకుండానే సమావేశం ముగిసింది. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం నాడు జరిగింది. ఈ సమావేశానికి బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, విప్ కాలవ శ్రీనివాసులు హాజరయ్యారు. హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె.పార్థసారధి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ఎమ్మెల్సీ మంగమ్మ మాత్రమే పాల్గొన్నారు. తక్కిన ఎమ్మెల్యేలు, ఎంపిలు గైర్హాజరయ్యారు.

మంత్రి సవిత

- అధికారం Vs ప్రతిపక్షం
- సభ్యుల మధ్య వాగ్వాదం
- సమస్యలు గాలికి..
- సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు కరువు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యల కంటే అధికార టిడిపి, ప్రతిపక్ష వైసిపి సభ్యుల మధ్య వాదనలకే సమయం సరిపోయింది. అధికార టిడిపి జెడ్పీటీసీ సభ్యుల్లో ఆగళి జెడ్పీటీసీ ఒక్కరే టిడిపి తరుపు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. తక్కిన వారందరూ వైసిపి నుంచి గెలుపొందినవారున్నారు. దీంతో అధికార టిడిపి ఎమ్మెల్యేలు, వైసిపి జెడ్పీటీసీల మధ్య పెద్దఎత్తున వాగ్వావాదం జరిగింది. సమావేశం ప్రారంభం నుంచి ముగిసేంత వరకు అరపులు, కేకలతో గందరగోళంగా మారింది. జెడ్పీటీసీలతో సమానంగా ఎమ్మెల్యేలు పోటీపడి విమర్శలకు దిగారు. ప్రభుత్వానికి మద్దతుగా మడకశిర ఎమ్మెల్యే ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీనికి ప్రతిగా పుట్లూరు జెడ్పీటీసీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ అమలు చేయాలన్న తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రతిపాదన పెట్టారు. దీనిపై ఎంఎస్.రాజు మీ ప్రభుత్వం హయాంలో ఏమి అమలు చేసారంటూ విమర్శలకు దిగారు. దీనికి వైసిపి జడ్పిటిసిలు ప్రతివిమర్శలకు దిగడంతో వివాదం చెలరేగింది. ఇది కొంతసేపటి తరువాత సద్దుమణిగాక జడ్పిటిసి సభ్యురాలు ఒకరు లేచి తమ ప్రాంతంలో పనులు చేస్తుంటే అధికార పార్టీ నాయకులు పనులు చేయించడం లేదని చెప్పారు. దీనిపైనా టిడిపి నాయకులు ప్రతిస్పందించడంతో సభలో గందరగోళం నెలకొంది. తాము ఎక్కడా పనులు ఆపడం లేదని మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ మూడేళ్ల కాలంలో టిడిపి జెడ్పీటీసీ సభ్యులు ఒక్కరుంటే ఆయనకు ఏ మేరకు నిధులు కేటాయించారో చెప్పాలని ఎంపి బికె.పార్థసారధి జెడ్పీ ఛైర్‌పర్సన్‌ను ప్రశ్నించారు. ఆయన అసమర్థత వల్ల నివేదికలు ఇవ్వడంలో జాప్యం చేయడంతో పనులు మంజూరులో ఆలస్యం జరిగిందని ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ సమాధానం ఇచ్చారు. దీనిపై విప్ కాలవ శ్రీనివాసులు స్పందిస్తూ గడిచిన ఐదేళ్లలో స్థానిక సంస్థలకు నిధులివ్వకుండా ప్రభుత్వం నిర్వీర్యం చేసింద న్నారు. తాము అధికారంలోకి వచ్చాకనే స్థానిక సంస్థలకు నిధు లు కేటాయించామని, దానికి వైసిపి ప్రజాప్రతినిధులే తమ వద్దకు వచ్చి హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. హంద్రీనీవా ద్వారా పేరూరుకు ఎందుకు నీరివ్వలేదని జడ్పిటిసి సభ్యులు ప్రశ్నించారు. మధ్యలో కాలువ గట్టు తెగినందున మరమ్మతులు చేపట్టాల్సి ఉందని, ప్రతిపాదనలు పంపామని అధికారులు చెప్పారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో మరమ్మతులు కూడా చేపట్టకపోవడం వలనే ఈ సమస్య వచ్చిందని అధికార టిడిపి నాయకులు విమర్శించారు. ఇలా ఆద్యంతం సమావేశం మొత్తం అధికార టిడిపి, ప్రతిపక్ష వైసిపి సభ్యుల మధ్య వాదోపవాదనలతోనే సమావేశం ముగిసింది.

జెడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ

హంద్రీనీవా అధికారులు గైర్హాజరు

జిల్లాలో కీలకమైన సాగునీటిపై చర్చకు వచ్చినప్పుడు హంద్రీనీవా అంశాన్ని లేవనెత్తారు. ఆ సమయంలో ఆ శాఖ అధికారులు రావాలని పిలిచారు. అయితే ఏ ఒక్క అధికారి సమాధానం ఇచ్చే వారు లేకపోవడంతో చర్చ వాయిదాపడింది.

సమాధానాల్లేని ప్రశ్నలు

సమావేశంలో జెడ్పీటీసీలు అడిగిన కొన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చే అధికారులే లేకుండా పోయారు. 108 వాహనాలు పనిచేయడం లేదని, ఉమ్మడి జిల్లాలో ఎన్ని పనిచేస్తున్నాయి.. ఎన్ని పనిచేయడం లేదంటూ మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మొదలుకుని ఇతర జడ్పిటిసిలు జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారిని అడిగారు. అవి తమ పరిధిలోకి రావని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి సమాధానం చెప్పారు. అరబిందో కంపెనీ వారి వద్దనే సమాచారం ఉంటుందని చెప్పారు. ఆరోగ్య శ్రీ కింద ప్రయివేటు ఆసుపత్రుల్లో వైద్యం అందివ్వడం లేదని అడిగిన ప్రశ్నకు కూడా కో ఆర్డినేటర్ నుంచి సమాధానం రాలేదు. ఇలా చాలా ప్రశ్నలకు అధికారుల నుంచి సమాధానం రాకుండానే సమావేశం ముగిసింది.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బికె.పార్థసారథి

హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు

ఒక్కసీజన్‌లోనే పూర్తి చేస్తాం

- ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమం, అభివృద్ధి ఆగదు
- ఐదేళ్ల వైసిపి పాలనలో ఆర్థిక విధ్వంసం
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-ఉరవకొండ

హంద్రీనీవా కాలువ వెడలుప్ప పనులను ఒక్క సీజన్‌లోనే పూర్తి చేసేలా పక్కా ప్రణాళికతో ప్రభుత్వం ముందుకెళ్తోందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో ఎంపి అంబికా లక్ష్మినారాయణతో కలిసి గురువారం ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉరవకొండ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లను పంపిణీ చేశారు. వజ్రకరూరు మండలం చిన్నహోతూరు గ్రామం వద్ద ఉన్న హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ కాలువలను పరిశీలించారు. ఉరవకొండ పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం తిన్నారు. హంద్రీనీవా కాలువ పరిశీలన సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం నుంచి జీడిపల్లి వరకు ఉన్న హంద్రీనీవా కాలువను వెడల్పు పనులు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే కాలువపై కంప చెట్లు తొలగింపు కార్యక్రమం ప్రారంభం అయ్యిందన్నారు. పూర్తిస్థాయిలో ప్రణాళికలు చేసుకుని హంద్రీనీవా కాలువను వెడల్పు చేస్తామని తెలిపారు. ఒక్క సీజన్లోనే పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా నిర్దేఇంచుకున్నారని తెలిపారు. జిల్లాకు ఒకవైపు నీళ్లను తీసుకొస్తూనే మరోవైపు డ్రిప్, స్ప్రింక్లర్లను అందిస్తున్నామన్నారు. డ్రిప్పుకు సంబంధించి 24 గంటల్లోనే అనుమతులు ఇచ్చేస్తున్నామని చెప్పారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిన రాష్ట్రంలో ఒక్కసారిగా అద్భుతాలు చేయడం సాధ్యమయ్యే పని కాదన్నారు. ఒక్కొక్కటి చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. రాష్ట్ర ఖజానా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. వచ్చే ఏడాది పాఠశాలలు తెరిచేలోపు తల్లికివందనం అందిస్తామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనంతపురంలో హార్టికల్చర్ ఎయిర్‌పోర్టు వస్తే ఇక్కడికి రైతులు మేలు జరుతుందని ఆదిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. ఈ ఎయిర్‌పోర్టు ఉరవకొండ నియోజకవర్గంలో వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్, ఏపీఎంఐపీ పీడీ రఘునాథరెడ్డి, గుంతకల్లు ఆర్డీవో ఎబివిఎస్‌బి శ్రీనివాస్, ఏడీ ఫిరోజ్ ఖాన్, మండల ఉద్యాన అధికారి నెట్టికంటయ్య, తహశీల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో రవికుమార్‌తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

డ్రిప్, స్ప్రింక్లర్లను అందిస్తున్న మంత్రి కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మినారాయణ

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

శ్రీశైలం లో జనవరి 28, 29 తేదీలలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయం వద్ద ధర్మవరానికి చెందిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. నాట్య గురువులు బాబు బాలాజీ, కమలా బాలాజీ వారి శిష్యులు ధర్మపథంలోని బ్రహ్మరి వేదికపై నిర్వహించిన నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. బాబు బాలాజీ కుమార్తెలు హర్షశ్రీ రామ లాలీత్యా చేసిన జంట నాట్యం ఆలరించింది. అనంతరం ఆలయ పిఆర్ఓ శివారెడ్డి చేతులమీదుగా అందరికీ జ్ఞాపికలతో పాటు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

డిసిసి ఉపాధ్యక్షులుగా మోహన్‌గాంధీ

ప్రజాశక్తి - కదిరి టౌన్

శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా,కదిరి నియోజకవర్గ బాధ్యులుగా కదిరికి చెందిన మోహన్ గాంధీని నియమించారు. ఈ సందర్భంగా మోహన్ గాంధీ మాట్లాడుతూ తనపై నమ్మకం వుంచి ఈ బాధ్యతలు అప్పచెప్పిన పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిళకు, సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరా రెడ్డి, గిడుగు రుద్రరాజు , డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా , పీసీసీ ఉపాధ్యక్షులు కోటా సత్యం తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై మరింత బాధ్యత పెరిగిందని పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు.

రోడ్డు నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో రోడ్డు ప్రమాదాల పర్యవసనాలపై పోలీస్ అధికారులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు . రోడ్డు భద్రతా నియమాలు పాటించడంపై ప్రజలకు వివరించారు. రోడ్డు భద్రత నియమాల పాటించడం వల్ల ప్రమాదాలను అరికట్టవచ్చని తెలియజేశారు. వాహన చోదకులు హెల్మెట్ ,సీటుబెల్టు ధరించాలని, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ వెళ్లరాదని, తదితర నిబంధనలు పాటించాలన్నారు. ప్రజల్లోకి ఇవన్నీ తీసుకెళ్లడంలో యువత, విద్యార్థులు కీలక పాత్ర పోషించి రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా అక్రమ రవాణా అడ్డుకట్టు వేసే విధంగా పోలీసులు అన్ని చర్యలు చేపట్టారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు

ప్రజాశక్తి - అగళి

ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఆర్డీవో ఆనంద్‌కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మండలంలోని నందరాజనపల్లి, ఆలూడిలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును గురువారం తనిఖీ చేశారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ఇక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుబ్బారావు, ఆర్ఐ చంద్రశేఖర్, వీఆర్వో లక్ష్మి, నరసింహమూర్తి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

3న 'పురం' మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

క్యాంపునకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న నాయకులు, కౌన్సిలర్లు

క్యాంపునకు బయలుదేరిన టిడిపి కౌన్సిలర్లు
టిడిపితో జతకట్టిన 16 మంది వైసిపి కౌన్సిలర్లు

ప్రజాశక్తి-హిందూపురం

మరో మూడు రోజుల్లో చైర్మేన్ ఎంపిక జరుగుతున్న నేపథ్యంలో గురువారం టిడిపి కౌన్సిలర్లతో పాటు టిడిపితో జత కట్టిన వైసిపి కౌన్సిలర్లను తీసుకుని టిడిపి నాయకులు క్యాంపునకు బయలుదేరి వెళ్లారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఒక్కసారిగా మున్సిపాలిటీలో ముఖచిత్రం మారిపోయింది. పదిమంది వైసిపి కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ కండువాను ఎమ్మెల్యే బాలకృష్ణ సమక్షంలో కప్పుకొన్నారు. మరో మూడు రోజుల్లో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నిర్వహించే అవకాశం ఉండడంతో కౌన్సిలర్లు ఎవరు చేజారి పోకుండా ఉండేలా తెలుగుదేశం అధిష్టానం ఆదేశం మేరకు స్థానిక సీనియర్ నేతలు కౌన్సిలర్లను క్యాంపునకు తరలించారు. కూటమి కౌన్సిలర్లతో పాటు వైసిపికి చెందిన 16 మంది కౌన్సిలర్లు క్యాంపునకు వెళ్లినట్లు సమాచారం. కాగా మరో ఆరుగురు వైసిపికౌన్సిలర్లు సైతం లోపాయికారి ఒప్పందం మేరకు చైర్ పర్సన్ ఎన్నిక జరిగితే గైర్హాజరు అవుతారన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశం మేరకు సీనియర్ టిడిపి నాయకులు ప్రత్యేక వాహనాల్లో కౌన్సిలర్లతో పాటు వారి కుటుంబ సభ్యులను క్యాంపుకు తీసుకెళ్లారు. 3వ తేదిన మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. అదే రోజు నేరుగా కౌన్సిలర్లను మున్సిపల్ కార్యాలయానికి తీసుకొని వచ్చేలా ప్రణాళిక రూపొందించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం క్యాంపునకు వెళ్లిన 24 మంది కౌన్సిలర్లతో పాటు ఎంపీ, ఎమ్మెల్యే ఓటుతో తెలుగుదేశం పార్టీకి 26 సంఖ్యాబలం ఉండడంతో ఆ పార్టీ ఛైర్మన్‌గా డి.ఇ.రమేష్ కుమార్ ఎన్నిక లాంఛనమేనని తెలుస్తోంది.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు : డిఆర్‌ఒ

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌ఒ

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లాలో జరగనున్న ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని డిఆర్‌ఒ విజయసారథి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో 12 శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్‌ఒ మాట్లాడుతూ మార్చి 1 నుంచి మార్చి 20 వరకు జిల్లాలో జరగనున్న ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షల్లో విద్యార్థులు పాల్గొంటారన్నారు. పరీక్షల నిర్వహణకు ముందస్తు ప్రణాళికల చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పరీక్ష కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాట్లపై ఈసందర్భంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం పూర్తిగా సహకరిస్తుందన్నారు. మొదటి విడతలో ఫిబ్రవరి 1న నైతిక విలువలు పరీక్షలు మూడున పర్యావరణ విద్య పరీక్షలు రెండవ విడతలో ఫిబ్రవరి 5 నుంచి 20 వరకు 20 కేంద్రాలలో ఒకేషనల్ పరీక్షలు ఫిబ్రవరి 10 నుంచి 20 వరకు జనరల్ ప్రాక్టికల్ జరుగుతాయన్నారు. ఈ పరీక్షలను అధికారులు విజయవంతం చేయాలని, ప్రశ్న పత్రాలు పోలీస్ స్టేషన్లలో భద్రపరచాలని చెప్పారు. పరీక్ష కేంద్రాలకు మొబైల్, వాచ్‌లను అనుమతించకూడదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని ఆ సమయంలో జిరాక్స్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాలలో అత్యవసర మందులతో వైద్య సిబ్బంది చికిత్స శిబిరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఇబ్బందులు ఎదురు కాకుండా ఆర్టీసీ బస్సులు నడపాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, పరీక్షల నిర్వహణ ప్రత్యేక అధికారి చెన్నకేశవ ప్రసాద్, ఆర్టీసీ డిఎం ఈనయతుల్లా, మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, డిఇసి సభ్యులు సురేష్ బాబు, రామరాజు, విద్యుత్ శాఖ డి ఈ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు జూనియర్ కళాశాలల బంద్



విలేకరుల సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా జూనియర్ కళాశాలలను శుక్రవారం బంద్ చేయిస్తున్నట్లు ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. ఈ మేరకు వారు గురువారం ధర్మవరం పట్టణంలో ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనంతపురం నగరంలో నారాయణ విద్యాసంస్థలలో ఫీజుల వేధింపుల కారణంగా ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి మరణించిన ఘటనపై తక్షణమే నారాయణ విద్యాసంస్థల యాజమాన్యాల పైన కేసులు నమోదు చేసి కళాశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన కార్యక్రమం చేపడితే విద్యార్థి నాయకులను అరెస్టు చేసి అక్రమ కేసులు బనాయించారని మండిపడ్డారు.ఇప్పటికైనా జిల్లా పోలీస్ యంత్రాంగం స్పందించి నారాయణ కళాశాల యాజమాన్యం పైన కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్, నామాల నాగార్జున, ఎఐఎస్‌బి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోతులయ్య జగదీష్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ప్రసాద్, వైస్సార్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు పురుషోత్తం ఏ ఐ ఎస్ బి నాయకులు తరుణ్ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వంశీ విక్కీ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహం వద్ద మంత్రి సవిత, తదితరులు

గాంధీ జీవితం ఆదర్శనీయం : మంత్రి సవిత

ప్రజాశక్తి-పెనుకొండ

జాతిపిత మహాత్మా గాంధీ జీవితం ఆదర్శనీయమని రాష్ట్ర బిసి సంక్షేమ చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత అన్నారు. మహత్మ గాంధీ 77 వర్ధంతి సందర్భంగా గురువారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ సర్కిల్లో ని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూప్రతి ఒక్కరు గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ఆచరించాలన్నారు.

11 సీట్లు వచ్చినా వైసిపికి బుద్ధి రాలేదు : వైసిపికి 11 సీట్లు వచ్చినా ఆ పార్టీ నాయకులకు బుద్ధి రాలేదని మంత్రి సవిత విమర్శించారు. కూటమి ప్రభుత్వంలెఠ ప్రజలకు 161 సేవలు వాట్సప్ ద్వారా అందనున్నాయన్నారు. 11 సీట్లకు పరిమితమైన వైసిపికి కూటమి ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హతలేదని అన్నారు. ఎన్నికల హామీల్లో ఇచ్చిన సూపర్ సిక్సను ఖచ్చితంగా అమలు చేస్తామని, త్వరలో తల్లికి వందనం పథకం తో పాటు మరి కొన్ని పథకాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మునిమడుగు వెంకట రాముడు, మాజీ ఎంపీపీ కేశవయ్య, పట్టణ కన్వీనర్ శ్రీరాములు యాదవ్, మాధవ నాయుడు, రామలింగ, త్రివేంద్ర, రమణమ్మ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దారి ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-పెనుకొండ

రైతుల పొలాలకు దారి ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకున్నారు. 'పొలాల దారికి కంచె' అని శీర్షిక ప్రచురితమైన కథనానికి రెవెన్యూ యంత్రాంగం స్పందించింది. రైతుల పొలాలకు దారి ఏర్పాటు చేసేందుకు అధికారులు గురువారం సర్వే చేపట్టారు. రైతులు శ్రీ షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ కు చెందిన సభ్యుల ఆధ్వర్యంలో మండల రెవెన్యూ అధికారి భాస్కర్ రెడ్డి వీఆర్వో ప్రవళిక, సర్వేయర్లు భరద్వారాజ్ గురువారం సర్వే నిర్వహించారు. సర్వేలో ప్రభుత్వ రాళ్లగుట్ట పొరంబోకు భూమి, నీటి కుంటలు, కొందరి రైతుల భూమిని అక్రమించి కంచె వేసినట్లు తేలింది. అదేవిధంగా రైతుల పొలాలకు వెళ్లే బండి దారి, వంకలను ఆక్రమించినట్లు అధికారులు గుర్తించారు. సర్వే అనంతరం నివేదికను తహశీల్దార్‌కు అందిస్తామని వారు తెలిపారు. తహశీల్దార్ శ్రీధర్ మాట్లాడుతూ.. షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ సభ్యులతో ఈ విషయంపై చర్చించామని వచ్చేనెల 6వ తేదీ న ప్రభుత్వ భూమిని ఆక్రమించి వేసిన కంచెను తొలగిస్తామని చెప్పారు. రైతుల పొలాలకు వెళ్లే దారిని కుంటలను ఫామ్ హౌస్ లో నుంచి తొలగిస్తామని ఆయన తెలిపారు.

సర్వే చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి
www.prajasakti.com

చెస్ టోర్నీ కరపత్రాలు విడుదల

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

కొత్తపేట–రామ్ నగర్ లో గల శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఫిబ్రవరి 8వ, తొమ్మిదవ తేదీలలో రెండు రోజులపాటు నిర్వహించే ఏడవ స్టేట్ లెవెల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్‌కు సంబందించిన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఎంఇఒ గోపాల్ నాయక్, యువర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ కమిటీ వారు పట్టణంలోని మెయిన్ బజార్లో గల స్వాతి క్లినిక్‌లో వీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వంకదారు మోహన, ఉపాధ్యక్షులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL.DISTRICT JUDGE, ANANTHAPURAMU

E.P.No: 68/2024 in Arbitration Case No:69/2022

Between:
M/S. Five Star Business Finance Limited, Anantapur represented by its Authorized Signatory Y.Shyam Prasad. Anantapur **...Petitioner/ D.Hr**

V/S

1.Ganganna.K S/o Narasimhulu.K, business, D.No.7-61, Sunnapugutta Thanda, Kadiri, Anantapur District- 515591.
2.Syamalamma.K W/o Ganganna.K, D.No.7-61, Sunnapugutta Thanda, Kadiri, Anantapur District. **...Respondants/J.Drs**

వేలం ప్రకటన

అర్జీదారుడు ఇ.పి.మొత్తమును రాబట్టుటకు జె.డి.ఆర్స్.కు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చి యున్నారు. వేలములో పాల్గొనదలచి వారు 07/02/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

SCHEDULE

The property is situated in RD Hindupur and SRD of Kadiri, within the limits of Kadiri Municipal Area, Kadiri Mandal, Anantapur District, Now Sri Sathya Sai District.
Sy No. 168-1, D.No:7-101, **Asst.No:**1952 **EXTENT** 96.73 Sq.yds, **Boundaris By: East By**: House of Jayamma,.**West By**:A Schedule site, **North By**: C Schedule Site **South By**:Road. **Measurements: East-West:**33.5 Feet and, **North-South:** 26 Feet
Totaly Measuring 96.73 Sq yeads
D.Hr.వాల్యు రూ.3,50,000/-
అమీన వాల్యు రూ.40,00,000/-
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

M.SURESH KUMAR, Advocate, Ananthapuramu. Cell:9441168233

IN THE COURT OF THE PRL.DISTRICT JUDGE, ANANTHAPURAMU

E.P.No: 505/2024 in ARC/FSBFL No:1415/2022

Between:
M/S. Five Star Business Finance Limited, Anantapur represented by its Authorized Signatory G.Giddaih. Kurnool **...Petitioner/ D.Hr**

V/S

1.Guntipalli Nageswaramma W/o Lakshminarayana.G
2.Guntipalli Kishor Kumar S/o Lakshminarayana.G
Both are R/at D.No:1-91, Narasimpalli Village, Bathalapalli Mandal, Anantapur District. Now Sri Sathya Sai District. **...Respondants/J.Drs**

వేలం ప్రకటన

అర్జీదారుడు ఇ.పి.మొత్తమును రాబట్టుటకు జె.డి.ఆర్స్.కు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చి యున్నారు. వేలములో పాల్గొనదలచి వారు 07/02/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

SCHEDULE

The property is situated in RD Hindupur and SRD of Dharmavaram, within the fields of Nidigallu Village & Panchayath Dharmavaram Mandal, Ananthapr DistNow Sri Sathya Sai District.
Sy No. 315-4, **EXTENT** 242 Sq.yds, **Boundaris**: **East By**: Sri Lakshminarasimha Swamy's Gutta,.**West By**: Rasta, **North By**:Boya Narasimhulu's Plot and **South By**:Exe's Land, Totaly Measuring 242 Sq yards
D.Hr.వాల్యు రూ.5,10,000/-
అమీన వాల్యు రూ.8,00,000/-
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

M.SURESH KUMAR, Advocate, Ananthapuramu. Cell:9441168233

IN THE COURT OF THE PRL.DISTRICT JUDGE, ANANTHAPURAMU

E.P.No: 500/2023 in A.A No:746/2022

Between:
M/s Shriram Finance Ltd. Kadiri Rep.by its GPA Holder S.Masthan Vali **...Petitioner/D.Hr**

V/S

1.B.Balu Naik S/o B.Hanumanthu Naik, D.No:7-186, Seshayyagaripalli Thanda Village, Kondakamarla Post, O.D.Cheruvu Mandal, Sri Sathya Sai Dist.
2.N.Ramesh Naik S/o Thulasi Naik D.No:7/236, Seshayyagaripalli Thanda Village, Kondakamarla Post, O.D.Cheruvu Mandal, Sri Sathya Sai Dist. **...Respondants/J.Drs**

వేలం ప్రకటన

అర్జీదారుడు ఇ.పి.మొత్తమును రాబట్టుటకు జె.డి.ఆర్.కు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చి యున్నారు. వేలములో పాల్గొనదలచి వారు 07/02/2025వ తేది ఉదయం 10:30 గం॥లకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

SCHEDULE

The property is situated within the Limits of Kondakamarla Village within S.R.O Kadiri Mandal, Sri Sathya Sai District.
Sy Nos. 1073, 1074, 1082, 1083, 1084, **EXTENT** 3-A.C, **Bounded By: East:** Vanka and Thippu Naik Land, **West By**: Land of mange Naik, **North By**:Land of Vanka & Venkataramudu, **South By**:Land of K.Sujathamma,
D.Hr.వాల్యు రూ.4,00,000/-
అమీన వాల్యు రూ.7,00,000/-
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

D.MALLESWARA REDDY, Advocate, Ananthapuramu. Cell:6304680318

రసాభాసగా కౌన్సిల్‌మీట్

వాగ్వాదం చేసుకుంటున్న సభ్యులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో గురువారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశం రసాబాసాగా సాగింది. మున్సిపాలిటీలో ప్రజల నుండి పన్నులు వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారంపై లేదని పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ ను నిలదీశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ నజీమున్నీసా అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభం కాగానే మూడు నెలలైనా సాధారణ సమావేశం నిర్వహించకపోవడంపై సభ్యులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కేవలం బిల్లులు ఆమోదం కోసం కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారని పలువురు కౌన్సిలర్లు కమిషనర్ కిరణ్ కుమార్‌ను నిలదీశారు. అనంతరం బడ్జెట్ ఆమోదంపై కౌన్సిలర్ల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ముందుగా అధికార టిడిపి కౌన్సిలర్ ఆల్పా ముస్తఫా మాట్లాడుతూ తమ వార్డులలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని అభివృద్ధి పనుల కోసం బడ్జెట్‌కి ఆమోదం తెలపాల్సిందేనని పట్టుపట్టారు. దీనికి వైసిపి కౌన్సిలర్లు అధికారులు మూడు నెలలైనా సమావేశం ఏర్పాటు చేయకపోవడం పై అధికారుల నిర్లక్ష్యాన్ని వ్యతిరేకిస్తూ ఎట్టి పరిస్థితుల్లోనూ బడ్జెట్ ఆమోదం తెలపేది లేదని అన్నారు. దీంతో తాత్కాలికంగా వాయిదా పడింది. అజెండాలోని కొన్నింటికీ ఆమోదం తెలుపుతూ మరి కొన్నింటికి వాయిదా వేశారు. సమావేశంలో పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ మున్సిపల్ వాణిజ్య సముదాయంలో పలువురు దశాబ్దాల నుండి కొనసాగుతున్నారని కొందరు చనిపోయిన తర్వాత కూడా రెన్యువల్ చేసి వారినే కొనసాగిస్తున్నారని విమర్శించారు. అటువంటి వాటిని

బడ్జెట్ ఆమోదంపై వాగ్వాదం

స్వాదీనం చేసుకొని మళ్ళీ టెండర్లు పిలిచి మున్సిపల్ ఆదాయానికి కృషి చేయాలని కోరారు. మున్సిపాలిటీకి చెత్త తొలగించే మిషన్ ఉన్నప్పటికీ ఆ మిషన్ కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమైందని విమర్శించారు. వలిసాబ్ రోడ్డు, ఎంజీ రోడ్డు పై చెత్తను శుభ్రం చేయడానికి మిషన్ ఒక్కరోజు కూడా రాలేదని అన్నారు. పట్టణంలోని కుక్కల బెడద ఎక్కువైందని పలువురు చిన్నారులు కుక్కల కాటుకు గురవుతున్నారని మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. చికెన్ సెంటర్ల వద్ద వ్యర్థాలు ఉండటంతో దుర్వాసన వస్తుందని కుక్కలు వాటి వద్దకు వెళ్లడంతో పిల్లల పై దాడులకు పాల్పడతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ కిరణ్ కుమార్, వైస్ చైర్మన్ గంగాదేవి, కౌన్సిలర్లు కళ్యాణ్, ఆల్ఫా ముస్తఫా, షబ్బీర్, ఖాసిం, వెంకట రమణమ్మ, పలువురు కౌన్సిలర్ల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుమ్మనూరు జయరాం క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మీడియా రంగానికి క్షమాపణ చెప్పాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈఎస్ వెంకటేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు గురువారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. ఒక బాధ్యత కలిగిన శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా వీధి రౌడీలా పాత్రికేయులను హెచ్చరించడం క్షమించరాని నేరమన్నారు. రైలు పట్టాలపై పెట్టి చంపుతా, తాటతీస్తా లాంటి మాటలు మాట్లాడి పాత్రికేయులను భయభ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తించడం సరికాదన్నారు. టీడీపీ అధిష్టానం గుమ్మనూరు జయరాం పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజాసమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి గాండ్లపెంట

ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని టిడిపి మండల కన్వీనర్ సి కొండయ్య కోరారు. ఈ మేరకు ఆయన టిడిపి నాయకులతో కలసి ఎంపీడీవో వెంకటరామిరెడ్డిని గురువారం కలిసి సమస్యను వివరించారు. ఎంపిడిఒ తన విధినిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్యాలయంలో రెండు వర్గాలు ఉన్నాయని ఎప్పుడూ గొడవలు జరుగుతూనే ఉన్నాయని ఇలా జరిగితే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి బి .ప్రసాద్, సింగల్ విండో అధ్యక్షులు పి.రామాంజుల రెడ్డి, వాల్మీకి సంఘం నాయకులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

కుష్టు వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి -నంబులపూలకుంట

మండల కేంద్రంలో గురువారం డాక్టర్ ఆనంద్ వర్ధన్,నోడల్ పర్సన్ రాధమ్మ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కుష్టు వ్యాధి నివారణపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న మంత్రి సవిత, తదితరులు

అన్ని చెరువులకూ నీరిస్తాం : మంత్రి

ప్రజాశక్తి - రొద్దం

నియోజకవర్గంలోని అన్ని చెరువులకు సాగునీరందేలా చర్యలు చేపడతామని మంత్రి సవిత తెలిపారు. ఇందులో భాగంగా గురువారం మండలంలోని బొక్సంపల్లి సబ్ స్టేషన్ వద్ద ఉన్న హెచ్ న్ ఎస్ఎస్ మడకశిర బ్రాంచ్ కెనాల్ ప్రధాన కాల్వను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. కాలువ పూర్తిగా పూడికతో నిండిపోయినట్లు గుర్తించారు. కాలువ పనులు పూర్తయితే పెనుకొండ నియోజకవర్గంలోని చెరువులతోపాటు హిందూపురం, మడకశిర నియోజకవర్గంలోని చెరువులకు కూడా నీరు వెళుతుందని వెంటనే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులను గాలికి వదిలేసిందని విమర్శించారు. రైతులకు సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

గాంధీ ఆశయాలు స్ఫూర్తి దాయకం

గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



గాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 77వ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చేనేత కార్మిక సంఘం నాయకులు ఎస్‌హెచ్. భాష, సిఐటియు జె.వి రమణ, అయూబ్‌ఖాన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నామాల నాగార్జున మాట్లాడుతూ గాంధీ పోరాటం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎల్ ఆదినారాయణ, ఎస్ హైదరవలి, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

తాడిమర్రి : మండల పరిధిలోని గ్రంథాలయాధికారి డి. శీనా నాయక్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి నిర్వహించారు. గాంధీ గా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు ర్పించారు.

ధర్మవరం రూరల్ : పట్టణంలోని గాంధీనగర్ సర్కిల్ లో గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి తెలుగుదేశంపార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరిసే సుధాకర్, మాధవరెడ్డి, కమతం కాటమయ్య, పణికుమార్ , కేశగాళ్ల శీన, బేమినేని ప్రసాద్, రూరల్ నాయకులు చింతలపల్లి మహేష్ చౌదరి, భాస్కర్ నాయుడు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి సందర్భంగా నూతన డిసిసి ఉపాధ్యక్షులు చిలమత్తూరు మోహన్ గాంధీ ఆధ్వర్యంలో కదిరి పట్టణంలోని రాణీపేట స్కూల్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : గాంధీజీ వర్ధంతి సందర్భంగా శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి,డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ ఆధ్వర్యంలో కళాశాలలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జి రమేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : గాంధీజీ ఆశయాలు కొనసాగిద్దామని టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, ఆర్య వైశ్య సంఘం నాయకులు ప్రశాంత్ కుమార్ తెలిపారు. గాంధీజీ వర్ధంతిని గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తల్లం మల్లికార్జున, సయ్యద్ బాషా, సామకోటి ఈశ్వరయ్య కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్: మహాత్మా గాంధీ భారతజాతికి చేసిన సేవలు మరువలేనివని పుట్టపర్తి వైద్య సిబ్బంది పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని జగరాజు పల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని వైద్య సిబ్బంది నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యాధికారులు గాంధీజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మునిచంద్రిక, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా గణాంక అధికారి కళాధర్, డిపిఎంఒ నాగరాజు, ఐడిఎస్‌పి సుబ్బారావు సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, పిహెచ్ఇఎన్ లలితకుమారి, సూపర్ వైజర్ చంద్రకళ, ఆరోగ్య కార్యకర్త ప్రమీల, ఆశా కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.

ముదిగుబ్బ : మహాత్మా గాంధీ వర్ధంతిని టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్య వైశ్యులు కిరాణా దుకాణం వద్ద మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్, తుపల్లి సూర్యనారాయణ, వేణు, వెంకటేశ్వర రెడ్డి నాగరాజు కిరణ్ ప్రసాద్, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు

మడకశిర రూరల్ : మండల పరిధిలోని జిల్లేడుగుంట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని ప్రధానోపాధ్యాయులు భూతన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కరియన్న, లలితమ్మ, రామాంజనేయులు పాల్గొన్నారు. అలాగే పాపసానపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, సురేష్, నాగరాజు, వాణికుమారి, హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తలుపుల :మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు ఎద్దుల రాముడు, నామకృష్ణ ప్రసాద్అంజి, , కేసి, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : మహాత్మా గాంధీ ఆశయాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని వైసిపి నాయకులు అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం వైసిపి కార్యాలయంలో నాయకులు గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్‌ప శివ, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు మహేష్ గౌడ్, నక్కలపల్లి శ్రీరామ్ రెడ్డి, జిల్లా నాయకులు శివ శంకర్ రెడ్డి, కౌన్సిలర్లు మల్లికార్జున, రామచంద్ర, నాగేంద్రబాబు, టౌన్ ప్రెసిడెంట్ మన్సూర్ ఖాన్, వార్డు ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు

పెనుకొండ నగర పంచాయితీ, శ్రీ సత్యసాయి జిల్లా
"ఇ" ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

టెండర్ నోటీసు నెం.100 to 103/PKD/15th FC-2022-23 (2nd installment) & BPS-LRS Funds/E1 (1st Call),
తేది:29-01-2025

పని పేరు	పనుల సంఖ్య	అంచనా మొత్తం
1. 15th FC Grant-2022-23 (2nd installment)	02 నెం.	రూ.50.00 లక్షలు
2. BPS-LRS Funds	02 నెం.	రూ.50.00 లక్షలు

ఆన్ లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 31-01-2025
ఆన్ లైన్‌లో షెడ్యూలు డౌన్‌లోడింగ్ చివరి తేది: 13-02-2025
బిడ్ తెరిచే తేది: 13-02-2025

తదుపరి వివరములకు www.tender.apeprocurment.gov.in "ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.
ఆఫీసు చిరునామా:- కమీషనర్, పెనుకొండ నగర పంచాయితీ, ఫోన్ నెం:7032750708

సం/-V.సతీష్ కుమార్
కమీషనర్,
పెనుకొండ నగర పంచాయితీ

రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లాకు బీసీ, బ్రాహ్మణ, ఈ బీసీ, కమ్మ, క్షత్రియ, రెడ్డి, వైశ్య, కాపు కార్పొరేషన్ల క్రింద రూ. 42.86 కోట్లతో 2024 యూనిట్లు ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరు అయ్యాయనిబీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.బీసీ కార్పొరేషన్ కు 1472, బ్రాహ్మణ కార్పొరేషన్‌కు 11, ఈ బీసీ కార్పొరేషన్ 86, కమ్మ, క్షత్రియ, రెడ్డి, కార్పొరేషన్ల ద్వారా 46,13,24 యూనిట్లు, వైశ్య కార్పొరేషన్ ద్వారా 17, కాపు కార్పొరేషన్‌కు 365 యూనిట్లు మంజూరయ్యాయని అన్నారు. స్థిర నివాసం గలవారు ఫిబ్రవరి 7వ తారీకు లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 21 నుంచి 60 ఏళ్లలోపు వయస్సు కలిగి, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, వయసు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పత్రాలతో వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి సమాచారం కోసం మండల, మున్సిపాలిటీ కార్యాలయాల్లో సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. అర్హత, ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి బత్తలపల్లి

రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ

ధర్మవరం సబ్ డివిజన్లో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్ పేర్కొన్నారు.గురువారం రాత్రి బత్తలపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందితో సమీక్షించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ధర్మవరం పట్టణంలోని ప్రధాన కూడళ్ళు,పోలీస్ స్టేషన్ సమీపాన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం సబ్ డివిజన్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటుపై దృష్టి సారిస్తామన్నారు. దాతలతో సమావేశమై వారి సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సోమశేఖర్, పోలీసులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

ప్రజాశక్తి - బుక్కపట్నం

మండల పరిధిలోని రామసాగరం గ్రామంలో గురువారం ఉదయం విద్యుత్ షాక్‌కు పాడిఆవు మృతిచెందింది. గ్రామానికి చెందిన రైతు రవికి చెందిన పాడి ఆవు మేతకు వెళ్లి నీరు తాగడానికి సమీపంలోని కాలువలోకి దిగింది. ఆసమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందింది.

దుకాణాల్లో చోరీ

ప్రజాశక్తి - కొత్తచెరువు

కొత్త చెరువులోని బుక్కపట్నం రోడ్డులో దర్గా కాంప్లెక్స్‌లోని రెండు దుకాణాల్లో బుధవారం రాత్రి చోరీ జరిగింది. సాయినాథ్ గుప్తా, మహబూబ్‌పీరాకు చెందిన దుకాణాల్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. దుకాణాల తాళాలను పగలగొట్టి అందులోఉణ సిగరెట్ బండళ్లు, సరుకులు చోరీ చేశారు. సాయినాథ్ గుప్తా దుకాణంలో రూపాయలు నగదు .మహబూబ్ పీరా దుకాణాల్లో రూ. 20వేల నగదు, రూ. 50వేల విలువ చేసే సిగరెట్లు బండళ్లను ఎత్తుకెళ్లారని బాధితులు తెలిపారు. సీసీ కెమెరాలను కూడా దొంగలు ధ్వంసం చేశారు. సంఘటనా స్థలాన్ని సిఐ ఇందిర, పోలీసులు పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఎద్దు మృతి

ప్రజాశక్తి - తనకల్లు

మండల కేంద్రంలోని గంగమ్మ గుడి సమీపంలో జాతీయ రహదారి 42 పై గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎద్దు మృతిచెందింది. ఎద్దుల బండిని బొలెరో వాహనం ఢీకొన్న ఈ ప్రమాదంలో ఒక ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది.మండల కేంద్రంలోని ఇందిరానగర్‌కు చెందిన వెంకటరమణ గురువారం ఎద్దుల బండితో వెళుతుండగా గంగమ్మ గుడి సమీపంలో అత్యంత వేగంగా వచ్చిన బొలెరో వాహనం ఎద్దుల బండిని ఢీకొంది. ఈ ప్రమాదంలో ఒక ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. వెంకటరమణకు గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదానికి బోలేరో డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని స్థానికులు తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపీ తెలిపారు.

ఒడి చెరువులో వరుస చోరీలు

ప్రజాశక్తి - ఓబుల దేవర చెరువు

ఓ.డి చెరువు మండలంలో వరస చోరీల పాల్పడుతున్న దొంగలు పోలీసులకు సవాలు విసురుతున్నారు. మండలాల్లోని పోలీసులను ఇతర ప్రాంతాలకు బందోబస్తుకు వేయడంతో పోలీస్ స్టేషన్లో తగు సిబ్బంది లేక భద్రత లోపం కొరవడుతోంది. దీంతో వరుస దొంగతనాలు చోటుచేసుకుంటున్నాయి. రెండు రోజుల క్రితం ఓ.డి చెరువు లో ఓ మహిళ మెడలో బంగారు చైను లాక్కెళ్లారు. తాజాగా మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ఉన్న దుకాణాలపై బుధవారం రాత్రి దొంగలు చొరబడ్డారు. బాబావలి దుకాణంలో షట్టర్ పగలకొట్టి దుకాణంలో ఉన్న రూ 30వేల నగదును ఎత్తుకెళ్లారు. అదే విధంగా పక్క షాపులో చోరీకి ప్రయత్నించగా దుకాణంలో నిద్రిస్తున్న యజమాని నిద్రలేచి అరవడంతో అక్కడి నుంచి దొంగలు ఉడాయించారు. ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి, సి ఐ నరేంద్రారెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

నిందితుడిపై ఎస్సీ,ఎస్టీ కేసు

ప్రజాశక్తి - గోరంట్ల

మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన వడ్డే శ్రీరాములు అనే వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు సిఐ శేఖర్ తెలిపారు. వడ్డే శ్రీరాములుపై మల్లెల గ్రామానికి చెందిన దళిత రామాంజి అనే వ్యక్తి చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు

మృతురాలి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి రొద్దం

రోడ్డు ప్రమాదంలో మృతి మండలంలోని గౌరాజుపల్లికి చెందిన మౌనిక కుటుంబాన్ని వైసిపి నాయకులు పరామర్శించారు. మౌనికరెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు బెంగళూరులో బస్సు కిందపడి మృతిచెందింది. మౌనిక మృతదేహాన్ని గురువారం గ్రామానికి తీసుకువచ్చారు. దీంతో మాజీమంత్రి శంకరనారాయణ, మాజీ మంత్రి ఉష శ్రీ భర్త చరణ్ రెడ్డి తదితరులు గ్రామానికి వెళ్లి మృత దేహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కన్వీనర్ తిమ్మయ్య, ఉజ్జినప్ప, బి నారాయణ రెడ్డి, మారుతీ రెడ్డి, సి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటి ఊటను అరికట్టండి

ప్రజాశక్తి - బుక్కపట్నం

మండల కేంద్రంలోని చెరువు నుంచి ప్రధాన పంట పొలాలకు వెళ్ళు కాలువల ద్వారా ఊటనీరు పలు వీధుల గుండా ప్రవహిస్తోందని వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలని ఆనయకులు కోరారు. ఈ మేరకు సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు సంజీవ రాయుడు, టిడిపి నాయకుడు చిన్నకృష్ణ తదితరులు ఊట నీరును ఆపాలని ఇరిగేషన్ జేఈ జమున బాయికి వినతి పత్రం సమర్పించారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించండి

ప్రజాశక్తి - కొత్తచెరువు

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తేవాలని. పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ తెలిపారు. కొత్త చెరువులోని శ్రీ చైతన్య పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు గురికాకుండా మంచి మార్గాన్ని అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ఇందిర, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-హిందూపురం

విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో ప్రవేటు విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. గురువారం పట్టణంలోని బిసి కళాశాల వసతి గృహంలో విద్యార్థి సంఘాల నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడారు. నారాయణ కళాశాల సీజ్ చేయాలని, మంత్రి నారాయణను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు చంద్రశేఖర్, నరసింహ మూర్తి, హుసేన్, మంజునాథ్, హుస్సేన్, నరేష్, ఆఫ్రిద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలనీ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో ఏపీలో సుపరిపరిపాలన విధానం ప్రపంచానికే రోల్ మోడల్ గా మారుతోందనిఅన్నారు. రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభించిన నేపథ్యంలో ఆయన సీఎం చంద్రబాబు నాయుడు కి , మంత్రి నారా లోకేష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ప్రజల వద్దకే పాలన తెచ్చామని గొప్పలు చెప్పుకున్న వైసిపి నాయకులు చిన్న సమస్యను కూడా పరిష్కరించలేకపోయారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవల్ని 9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

ఎపిడబ్ల్యూజెఎఫ్ టౌన్ అధ్యక్షులుగా మజ్జిగ భాస్కర్

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ఎపిడబ్ల్యూజెఎఫ్ ధర్మవరం టౌన్ అధ్యక్షులుగా మజ్జిగ భాస్కర్ ని ఎంపిక చేసినట్లు ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజినేయులు తెలిపారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను డివిజన్ అధ్యక్షులు మురళి గౌడ్, ప్రధాన కార్యదర్శి పతకమూరి నాగభూషణంలు అందించారు. టౌన్ అధ్యక్షులుగా మజ్జిగ భాస్కర్,ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బాబయ్య, మంజు, మల్లికార్జున, రవికుమార్, సహాయ కార్యదర్శిగా శ్రీనాథ్ గౌడ్‌ను ఎన్నుకున్నారు.

మహాత్ముడికి ఘన నివాళి

ఆర్ట్స్ కళాశాలలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

ప్రజాశక్తి-అనంతపురం

జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ శశాంక్ మౌళి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ గాంధేయవాదం ఎప్పటికీ అనుసరణీయమని తెలిపారు. గాంధీ పాటించిన అహింస, శాంతి విధానం ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమన్నారు. యువత గాంధీని ఆదర్శంగా తీసుకుని సన్మార్గంలో నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కేశవులు, ఎన్ఎస్ఎస్ అధికారులు బాలాజీ, సుధాకర్, రామకృష్ణ, అధ్యాపకులు రామచంద్ర, సుగప్ప, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం కార్పొరేషన్ : గాంధీజీ సిద్ధాంతాలను ఆచరించినప్పుడే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని నగర మేయర్ మహమ్మద్ వసీం తెలిపారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్‌తో పాటు డిప్యూటీ మేయర్లు వాసంతి, విజయభాస్కర్‌రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, కమిషనర్ మల్లికార్జునరెడ్డి మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేయర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ అహింసా మార్గంలో పయనించి గాంధీ ఆశయాల కోసం పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అనంతపురం రూరల్ : నగరంలోని రెండో రోడ్డులో ఉన్న వైసిపి జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ ఆధ్వర్యంలో మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వారు గాంధీ త్యాగాలు, సేవలను, సిద్ధాంతాలను కొనియాడారు. మహాత్ముడి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజల పక్షాన పోరాడటానికి వైసిపి ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, మేయరు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉరవకొండ : వజ్రకరూరు మండలంలోని చాబాల గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి ఎం.జగదీష్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్మగాంధీ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, వీఆర్వో సురేంద్ర, వెల్ఫేర్, ఇంజినీరింగ్, అగ్రికల్చర్, డిజిటల్ అసిస్టెంట్లు నరేష్, ప్రమోద్, కళ్యాణి, జ్యోతి పాల్గొన్నారు.

రాయదుర్గం : పట్టణంలోని గాంధీ చౌక్‌లో ఉన్న గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారిలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జయంతి సురేష్‌కుమార్, సభ్యులు సుదర్శన్, సుబ్రహ్మణ్యం, వెంకటరమేష్, లక్ష్మయ్యశెట్టి, లక్ష్మీనారాయణ, సూర్య సేవా సమితి ప్రతినిధులు శేఖర్, షబ్బీర్, శ్రీనివాసులు, వెంకటేశులు, మల్లికార్జున, తదితరులు ఉన్నారు.

యాడికి : స్థానిక శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పండితుడు దత్తుస్వామి, శేఖర్, ఆదిత్య, పవన్, విశ్వనాథ్, రాము, త్రినాథ్, రవి, ప్రదీప్ సతీష్‌బాబు పాల్గొన్నారు.

గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన

ప్రజాశక్తి-కొత్తచెరువు రూరల్

పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం విద్యార్థులకు గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, సిఐ ఇందిర పాల్గొని పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి వివరించారు. అంతేకాకుండా పోక్సో యాక్ట్, పిల్లల భద్రత, బాల్య వివాహాలు-అనర్థాలు, ఈవ్ టీజింగ్, డయల్-100, రహదారి భద్రత తదితర వాటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమావేశం

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

మండల రెవెన్యూ కార్యాలయంలో గురువారం తహశీల్దార్ బాలాజీ ఆధ్వర్యంలో మండలంలోని రేషన్ డీలర్లకు సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతి డీలర్ రేషన్‌కార్డుదారులకు సక్రమంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ శ్వేత, విఆర్వోలు, డీలర్లు పాల్గొన్నారు.

చెడు వ్యసనాల జోలికెళ్లొద్దు

ప్రజాశక్తి-నార్పల

విద్యార్థులు చెడు వ్యసనాల జోలికెళ్లొద్దని హెడ్‌కానిస్టేబుల్ శివ హెచ్చరించారు. స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడామైదానంలో గురువారం పోలీసులు విద్యార్థులకు దుర వ్యసనాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. హెడ్ కానిస్టేబుల్ శివ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలు, చెడు స్నేహాలు, ఆకర్షణకు గురై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. బాగా చదివి పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు రాజు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక సెల్

ప్రజాశక్తి-ఉరవకొండ

పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసినట్లు ఆర్‌డబ్ల్యుఎస్ జెఈ కేసీ.ఐజయ్య తెలిపారు. పట్టణంలోని తన కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తినా, పైపులు లీకేజీ అవుతున్నా మానిటరింగ్ సభ్యులైన శేషాచలం 94911 20803, కుళ్లాయప్ప 98668 26367, శ్రీరాములు 99898 04225 లకు ప్రతి రోజూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటలలోపు సమాచారం ఇస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ప్రజలు కూడా సహకరించి నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి-తాడిమర్రి

ఉత్తమ అధికారులుగా అవార్డు పొందిన వారిని గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు గోపాలరెడ్డి, ఎంపీడీవో రంగారావు, ఏపిఒ సంజీవరెడ్డి పాల్గొన్నారు.

గాండ్లపెంట : ఉత్తమ అధికారిగా అవార్డు పొందిన తహశీల్దార్ బి. బాబురావును గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సి కొండయ్య, మాజీ సర్పంచి బి. ప్రసాద్, సింగల్ విండో అధ్యక్షులు పి రామాంజులు రెడ్డి వాల్మీకి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ డి ఆనంద్ పాల్గొన్నారు

నేడు విద్యాసంస్థల బంద్ : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-ఉరవకొండ

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం చేపడుతున్న విద్యారంగ సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్ధార్థ పిలుపునిచ్చారు. పట్టణంలో గురువారం ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు నందు, హారున్‌రషీద్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సిద్ధార్థ మాట్లాడుతూ అనంతపురంలోని నారాయణ జూనియర్ కళాశాలలో విద్యార్థి ఆత్మహత్యకు సంబంధించి యాజమాన్యంపై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నారాయణ విద్యాసంస్థల తొత్తుగా పనిచేస్తున్న జిల్లా ఆర్ఐఒ వెంకటరమణ నాయక్‌ను సస్పెండ్ చేయాలని, విద్యార్థి మృతిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించాలని డిమాండ్ చేశారు.

కళ్యాణదుర్గం : నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం కేసు నమోదు, అనంతపురంలో కళాశాలను సీజ్ చేయడంలో విద్య, పోలీసు యంత్రాంగం నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ చేపడుతున్న విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నాయకులు గురువారం కళ్లకు గంతలు కట్టుకొని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, పట్టణ అధ్యక్షుడు ధనుష్,

కళ్యాణదుర్గంలో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఎఐఎస్ఎఫ్ తాలూకా ఉపాధ్యక్షులు మురళీ, హర్షవర్ధన్, నాయకులు జగదీష్, మోహన్, తరుణ్, వెంకీ, వైఎస్ఆర్ఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి షెక్షావలి పాల్గొన్నారు.

రాయదుర్గం : నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చేపడుతున్న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలో వారు మాట్లాడుతూ విద్యార్థి మృతికి కారణమైన నారాయణ విద్యాసంస్థను సీజ్ చేసి, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, నారాయణను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వంశీ, ఎఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఎన్ఎస్‌యుఐ ప్రతినిధి అనిల్‌కుమార్ తెలిపారు.

ఈ క్రాప్ నమోదును పరిశీలిస్తున్న ఆర్డీవో వసంతబాబు

పారదర్శకంగా ఈ క్రాప్ నమోదు

ఆర్డీవో వసంతబాబు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

ఈ క్రాప్ నమోదును పారదర్శకంగా చేపట్టాలని ఆర్డీవో వసంతబాబు ఆదేశించారు. కందు కూరులో సాగు చేసిన వేరుశనగ పంటను గురువారం ఆయన పరిశీలించి ఈ క్రాప్ నమోదు చేప ట్టారు. ఈ క్రాప్ నమోదు ఎలా చేస్తారనే విషయాలపై రైతులకు వివరించారు. పట్టాదారుని పేరు, 1-బి, సర్వే నంబర్లు, సాగుచేసిన పంట విస్తీర్ణం సక్రమంగా ఆన్‌లైన్‌లో పొందుపరిచి పంట సాగుపై స్పష్టత తెలియజేసేలా ఉండాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ బాలకిషన్, ఏవో, ఎఇఒలు పాల్గొన్నారు.

మెటీరియల్ పంపిణీ చేస్తున్న ట్రస్టు సభ్యులు

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-రాయదుర్గం

డి.హీరేహాల్ మండలంలోని పులకుర్తి జడ్పీ హైస్కూల్‌లో గురువారం 37 మంది పదో తరగతి విద్యార్థులకు పులకుర్తి విద్య, సంక్షేమ ట్రస్ట్ ద్వారా హెచ్ఎం మరియమ్మ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ట్రస్ట్ బాధ్యులు తిప్పయ్య, ప్రకాష్, షాకీర్, రాము, శ్రీరామ్ మాట్లాడుతూ ట్రస్టు ఆధ్వ ర్యంలో భవిష్యత్తులో గ్రామీణ విద్యాభివృద్ధికి తమవంతు సాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, జ్యోతిర్మయి, ఓబుళపతి, స్వామినాథ్‌రెడ్డి, జ్యోత్స్న, ముత్తమల్, అనిత, ఓబులేసు, సిద్దయ్య, ఎస్ఎంసి ఛైర్మన్ బసవరాజు, వైస్ ఛైర్మన్ భాగ్యమ్మ, మంజు విద్యార్థులు పాల్గొన్నారు.

3న సామూహిక అక్షరాభ్యాసం

రాయదుర్గం : పట్టణంలోని సరస్వతీ శిశు మందిరంలో ఫిబ్రవరి 3వ తేదీ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాఠశాల కమిటీ అధ్యక్షులు ధనార్జన గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 3-5 ఏళ్ల లోపు పిల్లలను తీసుకొస్తే శారద ట్రస్ట్ నిర్వాహకులు అర్చనానంద చేతుల మీదుగా పిల్లలకు అక్షరా భ్యాసం చేయిస్తామని తెలిపారు. హెచ్ఎం వద్ద పేర్లు నమోదు చేయించుకోవాలని తెలిపారు.

రేపు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓపెన్ డే

ప్రజాశక్తి-హిందూపురం

ఉన్నత ప్రమాణాలను, సదుపాయాలను విద్యార్థినులకు అందించడమే ధ్యేయంగా కృషిచేస్తున్నట్లు ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ప్రగతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె గురువారం మాట్లాడుతూ, స్థానిక ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సదుపాయాలపై డిగ్రీలో ప్రవేశపెట్టిన సింగల్ మేజర్ కోర్సుల గురించి అవగాహన కోసం 'ఓపెన్ డే' పేరుతో ఫిబ్రవరి 1వ తేదీన కళాశాలలోని సీనియర్ ఇంటర్ విద్యార్థులకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లోని ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థినులు, తల్లిదండ్రులను, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులను కళాశాలకు ఆహ్వానిస్తున్నామన్నారు. కళాశాలలోని అత్యాధునిక ప్రయోగశాలలు, కంప్యూటర్ విద్య, జెకెసి, లాంగ్వేజ్ ల్యాబ్స్ తో పాటు ఎన్ఎస్ఎస్, ఎన్.సి.సి, స్పోర్ట్స్ సెంటర్లను విద్యార్థినులు సందర్శించే విధంగా ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. ఉన్నత విద్యార్హతలు, విశేషమైన అనుభవం కల్గిన అధ్యాపకుల బోధన వలన కళాశాల ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నదని పేర్కొన్నారు. హాస్టల్ వసతితో పాటు, దాతల సహకారంతో ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని, మినరల్ వాటర్ సదుపాయాన్ని ఏర్పాటుచేశామన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను, మధ్యాహ్న భోజనాన్ని ఉచితంగా అందించడంలో ఎస్కే యూనివర్సిటీలోనే కాకుండా, రాష్ట్రస్థాయిలోనే ఎంతో పేరు కల్గిన తమ కళాశాలను సందర్శించి, వాస్తవాలను పరిశీలించాలని విద్యార్థినులకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ సూచించారు.

మలేరియాపై ప్రజలకు అవగాహన అవసరం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

మలేరియా వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా యూనిట్ అధికారి ఓబులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ జయరాం నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి ఎంపిపిల సంఘం జిల్లా కమిటీ ఎంపిక

ప్రజాశక్తి-అనంతపురం

వైసిపి పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ అనుబంధ ఎంపిపిల సంఘం జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా కె.చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్.హేమలత, రాష్ట్ర అడహక్ కమిటీ సభ్యులుగా జి.వరలక్ష్మి, ఎన్.వెంకటనారాయణ, జి.ఉమాదేవి, జిల్లా అడహక్ కమిటీ సభ్యులుగా ఎం.భవాని, బి.మాధవి, ఆర్.రమావత్‌దేవి, జి .విశాలాక్షిల ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం వెన్నపూస రవీంద్రారెడ్డిని శాలువా తో సత్కరించారు. పంచాయతీరాజ్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

నూతనంగా ఎన్నికైన వైసిపి ఎంపిపిల సంఘం జిల్లా కమిటీ